క్లుప్తంగా

14 మంది జూదరుల అరెస్టు

● రూ.1.23 లక్షల నగదు పట్టివేత

బేస్తవారిపేట: మండలంలోని పూసలపాడు సమీపంలోని పొలాల్లో పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ బి.నరసింహారావు తెలిపారు. భారీ స్థాయిలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో సీఐ రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.1,23,700 నగదు, 18 సెల్‌ఫోన్‌లు, 10 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల అదుపులో జూదరులు

పుల్లలచెరువు: మండలంలోని తెల్లగట్లలో పేకాట ఆడుతున్న వారిపై గురువారం దాడులు నిర్వహించినట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2240 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పొదిలి: విశ్వనాథపురంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ అంకబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలించాలని ఆయన కోరారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

గిద్దలూరు రూరల్: స్టాంపు విలువ పెంచినందుకు నిరసనగా న్యాయవాదులు రెండు రోజుల పాటు కోర్టుకు వెళ్లకుండా విధులు బహిష్కరిస్తున్నట్లు గిద్దలూరు బార్ అసోషియేషన్ అధ్యక్షుడు షేక్ యాసిన్‌బాషా తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాలి

యర్రగొండపాలెం: గృహాల సముదాయాల మధ్య చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాలని, ఇవి దోమలకు ఆవాసాలుగా మారి అంటురోగాలకు దారితీస్తాయని డీఎల్‌డీవో టీవీఎస్ సాయికుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా స్వచ్ఛత ఏక్ సంకల్ప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా వీధుల్లో నిల్వ ఉన్న చెత్త కుప్పలు ఎత్తేశారు. స్వచ్ఛత ఏక్ సంకల్ప్ ఉద్దేశ్యాన్ని నెరవేర్చుతామని ప్రమాణం చేశారు. ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, ఎంఈవో పి.ఆంజనేయులు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి పాల్గొన్నారు.

సజ్జ రైతులు అప్రమత్తంగా ఉండాలి

తాళ్లూరు (ముండ్లమూరు): ప్రస్తుతం సజ్జ పైరు పక్వానికి వచ్చినందున మరో పది రోజుల్లో కోతకు వస్తుందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని శివరామపురంలో గురువారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జ పైరును పరిశీలించారు. రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కోత దశలో ఉన్న సజ్జ పైరును చిలుకలు, పిట్టలు ఎక్కువగా తింటాయని చెప్పారు. వాటి నుండి పంటను కాపాడుకునేందుకు తళుకు రిబ్బన్లు పంట పొలం చుట్టూ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట వీఏఏ రాజశేఖరరెడ్డి ఉన్నారు.

నేడు రాచర్లలో స్పందన

రాచర్ల: మండల కేంద్రం రాచర్ల తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగంలోని టీసీ భవనంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎం.దిలీప్‌కుమార్ గురువారం తెలిపారు. స్పందన కార్యాక్రమానికి కలెక్టర్ దినేష్‌కుమార్ హాజరవుతున్నారని చెప్పారు. మండలంలోని రెవెన్యూ సమస్యలతో పాటు ఇతర సమస్యలుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కలెక్టర్ అధ్వర్యంలో నిర్వహించే స్పందన కార్యాక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భవిత కేంద్రంలో అన్నదానం


భోజనం వడ్డిస్తున్న నూర్జహాన్

పొదిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్ జన్మదినం గురువారం స్థానిక భవిత కేంద్రంలో జరిగింది. అనంతరం కేంద్రంలోని పిల్లలకు అన్నదానం చేశారు. ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, ఐఈడీ ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, షాహిదా పాల్గొన్నారు.

అదుపుతప్పిన లారీ

కురిచేడు: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద ఓ పైపుల లోడు లారీ అదుపు తప్పింది. డ్రైవర్ అప్రమత్తమై లారీని వేగం పూర్తిగా తగ్గించి కేకలు వేశాడు. ఇంతలో ఎదురుగా టీసీఎం లారీ వచ్చి పైపులను తగలటంతో పెద్ద ప్రమాదం తప్పింది. కొందరు రోడ్డుపై నుంచి పక్కనున్న షాపుల్లోకి పరుగులు పెట్టగా మరికొందరికి ఏం జరుగుతుందో అర్థంకాక అలాగే నిలబడి చూశారు. అదృష్టవశాత్తు ప్రజలకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్ క్లియర్ చేశారు.


తాళ్లూరు: విఠలాపురంలో..


ముండ్లమూరు: శంకరాపురంలో..


గొలపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం


గిద్దలూరు: కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్, ఎంపీపీ


ఓపీలు రాయించుకుంటున్న రోగులు

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

బేస్తవారిపేట: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ఆవరణలో గురువారం జగనన్న సురక్ష మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వైద్య నిపుణులు వైష్ణవి, ఇమ్రాన్, మహబూబ్‌వలి, పృథ్వీరాజ్, వికాష్‌ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేశారు. 623 మందికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ పార్వతి, డీటీ జితేంద్రకుమార్, సర్పంచ్ బుద్దుల ఆశ్రిత జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, పీహెచ్‌సీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సర్పంచ్ మారం ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని విఠలాపురంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 209 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు వారందరికీ మందులు పంపిణీ చేశారు. 96 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 35 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆరుగురిని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. ఎంపీడీఓ కేవై కీర్తి, ఎంఎల్‌ఓ నాగమల్లేశ్వరరావు, గైనకాలజిస్ట్ ప్రణవి, అరుణకుమారి, వైద్యాధికారులు ఖాదర్‌మస్తాన్‌వీ, రాజేష్‌యాదవ్, మౌనిక పాల్గొన్నారు.

ముండ్లమూరు: గ్రామ స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందించడం పేదలకు వరమని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. మండలంలోని శంకరాపురంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, తహసీల్దార్ నయీం అహ్మద్, డాక్టర్లు జ్యోతి, మధుశంకర్, హెచ్‌వీ కేవీ రాజు పాల్గొన్నారు.

పొదిలిరూరల్: ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు రక్షణగా నిలుస్తోందని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం. సుగుణకుమార్ అన్నారు. పాములపాడు సచివాలయం పరిధిలోని గొల్లపల్లిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 305 ఓపీలు వచ్చినట్లు తెలిపారు. ఈఓఆర్డీ కృష్ణ, మండల సచివాలయాల కన్వీనరు పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి, సర్పంచ్ పేరం చంద్రమ్మ, పేరం కొదండరామిరెడ్డి, డాక్టర్లు నర్మదా, బ్లెస్సీ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన లభిస్తోందని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్లుపల్లెలో వైద్య ఆరోగ్య సిబ్బంది గురువారం ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. తహసీల్దార్ డి.సీతారామయ్య, కెఎస్‌పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి నాయబ్‌రసూల్, డాక్టర్లు సుమయా, ఖాదరయ్య, వైస్ ఎంపీపీ నోబెల్, సీడీపీఓ జ్యోతి, సర్పంచి రాజశేఖర్‌రెడ్డి, ఈఓఆర్డీ చెన్నారావు పాల్గొన్నారు.

కురిచేడు: రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని జెడ్పీటీసీ సుముం వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఎంపీపీ వెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో 304 మందికి సాధారణ పరీక్షలు, గర్భిణులకు 13 మందికి పరీక్షలు, 98 మంది కంటి పరీక్షలు చేసినట్లు వైద్యాధికారి పి.ప్రవీణ్ తెలిపారు. రోగులకు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సుధారాణి, డాక్టర్ హేమసుధ, డాక్టర్ సుప్రియలు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం తయారు చేసి స్టాల్ ఏర్పాటు చేసి ప్రదర్శన చేశారు. తహసీల్దార్ మిడసల జ్వాలా నరసింహం, ఈఓఆర్డీ ప్రసాదరావు, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకట నర్సయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, అంకె కృష్ణ, కొలూరి నరసింహా పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట ఆరోగ్య రక్ష అని తిప్పాయిపాలెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హిమబిందు అన్నారు. గురువారం మండలంలోని వేములకోటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ వైద్యం అందించాలనే సంకల్పం చాలా గొప్పదన్నారు. స్పెషలిస్టు డాక్టర్ విజయ్‌కుమార్, ఎస్. స్ఫూర్తి, ఎంపీడీఓ తోట చందన, సర్పంచ్ రాజేశ్వరీ, పీఆర్ఓ సుబ్బరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్‌వీ నారాయణ రెడ్డి, రేవతి, ఏఎన్ఎంలు రమాదేవి, స్వర్ణలత పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: నాయుడుపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గజ్జలకొండ డాక్టర్ ఏ. సుమిత గురువారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కంభం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాగుటూరులో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ ముఖ్య అతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ జగదీష్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పెద్ద నల్లకాల్వలో..

జగనన్న సురక్ష వైద్యశిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓ ప్రసాద్ బాబు అన్నారు. మండలంలోని పెద్దనల్లకాల్వ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్‌లు పాలడుగు ఓంకారం, శ్రీనివాస్, రసూల్, పల్నాటి బోడయ్య, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, వైద్యులు డాక్టర్ అక్తర్ రసూల్, డాక్టర్ పర్వీన్, డాక్టర్ పూజిత, డాక్టర్ నవాజ్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, స్వప్న, విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పేదలకు మెరుగైన వైద్యం అందించటమే జగనన్న సురక్ష ధ్యేయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని యడవల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, తహసీల్దార్ వేణుగోపాల్‌రావు, ఎంఈఓ మస్తాన్‌నాయక్, నాయకులు గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్‌లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొమరోలు: పేదల ఆరోగ్యంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని తాటిచెర్లలో గురువారం ఆమె ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బొమ్మిని రంగమ్మ, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాదం వేణుగోపాల్, అల్గొండర్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ నరసయ్య, వైద్యాధికారి డాక్టర్ భాను పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్ పేర్కొన్నారు. మండలంలోని ఎండూరివారిపాలెం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు గ్రామాల్లోనే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఎంపీడీఓ సాంబశివరావు, వైద్యాధికారి శ్రీనివాసరావు, కరుణకుమార్, ఈఓఆర్డీ మురళీమోహన్ పాల్గొన్నారు.


బేస్తవారిపేట: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


వేములకోటలో అద్దాలు పంపిణీ చేస్తున్న డాక్టర్లు కనకదుర్గ, హిమబిందు, ఎంపీడీఓ చందన


పెద్దదోర్నాలలో..


కొమరోలు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అమూల్య


త్రిపురాంతకం: ఎండూరివారిపాలెంలో..


కంభం: పెద్దనల్లకాల్వలో..

బాపూజీ స్వరాజ్యం జగన్‌తో సాకారం


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొనకనమిట్ల: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గ్రామ సచివాలయాల వ్యవస్థను తీసుకొచ్చారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగంపల్లిలో నూతన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించారు. వారికి స్థానిక నాయకులు మేళతాళాలు, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సుమారు 1.36 లక్షల మందికి ఉద్యోగ భద్రత కల్పించారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ కన్వీనర్ సానికొమ్ము వెంకటస్వామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, సచివాలయ కార్యదర్శి కాశీం, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, సచివాలయ సర్పంచ్‌లు వల్లమూడి మురళీమోహన్, విడగొట్టు అంజనీకుమారి, బాలాంజనేయులు, వైఎస్సార్ సీపీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, యూత్ కన్వీనర్‌లు సైకం రమణారెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, సీసీకెఆర్ శ్రీను, ఎంఆర్‌ఎఫ్ వెంకటేశ్వరరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, ఉన్నం శ్రీనివాసులు, బైరెడ్డి కొండారెడ్డి, కసిబిసి వెలుగొండయ్య, కసిబిసి గురవయ్య, మాజీ సర్పంచ్‌లు కసిబిసి యర్రయ్య, కొక్కెర వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి పేరారెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకు ఓ చరిత్ర


వృద్ధురాలికి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ, ఉడుముల

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న గడప గడపకు కార్యక్రమం ఊరూర చరిత్ర సృష్టిస్తోందని ర్కాపురంఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాగంపల్లి, ఎస్సీ, బీసీ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, గ్రామ సర్పంచ్ తాతిరెడ్డి చినవెంకటరెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ కన్వీనర్ సానికొమ్ము వెంకటస్వామిరెడ్డి, సచివాలయ కన్వీనర్ తాతిరెడ్డి పెదవెంకటరెడ్డిలతో పర్యటించారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అన్నారు.

గడపగడపలో నీరాజనం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన పార్టీ నాయకులకు, అధికారులకు ప్రజలు నీరాజనం పలికారు. ప్రజలు మేళతాలాలు, బాణసంచా కాలుస్తూ, పూలతో అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక పార్టీ నాయకులు తాతిరెడ్డి పెదవెంకటరెడ్డి, సైకం రమణారెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, కసిబిసి వెలుగొండయ్య, యర్రయ్య, గురవయ్య, సానికొమ్ము వెంకటస్వామిరెడ్డి, యర్రయ్య, మహిళలు పూలతో స్వాగం పలికారు. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్‌లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామానారాయణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కన్వీనర్ ఏలూరి సంజీవరెడ్డి, సచివాలయ సర్పంచ్‌లు వల్లమూడి మురళీమోహన్, విడగొట్టు అంజనీకుమారి, బాలాంజనేయులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కిట్స్‌లో అవగాహన కార్యక్రమం

మార్కాపురం: కృష్ణచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్రియేటివ్ థింకింగ్ డెవలప్‌మెంటు అండ్ ఎంప్లాయిమెంటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. డాక్టర్ కె. శ్రీలక్ష్మి, సుబ్బారావు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. కృష్టారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రంగనాయకులు, ఏఓ బి. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీవీ అనిల్‌కుమార్, వలు విభాగాల అధిపతులు పి. రామ్మోహన్, డాక్టర్ జె.వి అనిల్‌కుమార్, కె. కిషోర్‌బాబు, కె. రాముడు, ప్రసన్న మురళి, ఎన్. రంగస్వామి పాల్గొన్నారు.

సబ్సిడీపై బిందు సేద్య పరికరాలు

కొమరోలు: 90 శాతం సబ్సిడీపై చిన్న, సన్నకారు రైతులకు బిందు సేద్య పరికరాలను ప్రభుత్వం అందజేస్తోందని గిద్దలూరు ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ తెలిపారు. మండలంలోని అల్లినగరంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. బిందు సేద్య పరికరాల వినియోగం గురించి, బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు, యాజమాన్యం, ఆమ్ల చికిత్స ద్వారా బిందుసేద్య పరికరాలను శుభ్రం చేసుకుని వినియోగాలను పెంచడం గురించి రైతులకు ఉద్యానవన శాఖాధికారి విష్ణుప్రియ అవగాహన కల్పించారు. ఎంఐఏఓ మోహనకృష్ణ, భూమి కంపెనీ డీసీఓ గురువయ్య పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాల తనిఖీ

కొమరోలు: మండలంలోని గోపాలునిపల్లె ఏబీఎం ఎయిడెడ్ పాఠశాలను మార్కాపురం డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ గురువారం తనిఖీ చేశారు. ఏబీఎం ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరుతూ పాఠశాల యాజమాన్యం అధికారులకు విన్నవించుకోగా డీఈవో ఆదేశాల మేరకు డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్ గురువారం పాఠశాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎవరూ లేరని, ఉన్నత పాఠశాలలో ఐదుగురు మాత్రమే విద్యార్థులు ఉన్నారని డిప్యూటి డీఈవో తెలిపారు. 1 నుంచి 10వ తరగతి వరకు 53 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆన్‌లైన్ పాఠశాల యాజమాన్యం పేర్కొన్నదని, సంబంధిత నివేదికను డీఈవోకు అందిస్తున్నట్లు తెలిపారు. వీరి వెంట బేస్తవారపేట, రాచర్ల ఎంఈవోలు జింకా వెంకటేశ్వర్లు, గిరిధరశర్మ ఉన్నారు.

భూగర్భ జలాలు పెంచేలా కృషి చేయాలి

● డ్వామా పీడీ శీనారెడ్డి

పుల్లలచెరువు: గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంచే విధంగా ఉపాధి సిబ్బంది కృషి చేయాలని డ్వామా పీడీ శీనారెడ్డి కోరారు. గురువారం ఆయన మండలంలోని పుల్లలచెరువు, పిడికిటివానిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఉపాధి హామీ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రాంతంలో నీటి శాతం తక్కువగా ఉన్నందుతో గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ముఖ్యంగా ఇంకుడు గుంతలు తీయించడం, పొలాల్లో కందకాలు తవ్వించడం, నీరు లేని బావుల వద్ద నీరు ఎలా ఉంటుందనే దానిపై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఉద్యానవన పంటల సాగు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్, ఉద్యాన వన పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయన వెంట ఎంపీడీవో మరియదాసు, ఏపీడీ, సిబ్బంది పాల్గొన్నారు.


ఎవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న పీడీ శీనారెడ్డి

ఉత్సాహంగా జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు

దర్శి: స్థానిక ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి రెజ్లింగ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మాధవరావు ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. అడ్మిషన్లు, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ప్రకటించారు. గ్రీకో అండ్ ఫ్రీ స్టైల్ విభాగంలో దర్శికి చెందిన సీహెచ్ బెంజిమెన్ -63కే, నన్నీబాబు-65కే, పి. విజయ్-61కే, కె.పాలు-60కే, వెలుగొండకు చెందిన ఓ.కార్తీక్-57కే, ఆర్.తిమోతి-55కే, ఎం. ఏసుపాదం-97కే, పి.రాహుల్-130కేలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా పీఈటీలు చొర్ల సుబ్బారావు, ఎస్. చంద్రశేఖరరావులు వ్యవహరించారు. క్రీడాకారులను అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఆదినారాయణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. రాజశేఖర్, నారాయణరాజా, సిబ్బంది అభినందించారు.

క్రీడాకారులకు అభినందన సభ


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దొనకొండ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వీవీ రామాంజనేయులు అధ్యర్యంలో ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇటీవల ఒంగోలులోని మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిలో పుట్‌బాల్ అండర్ 17లో ఎన్. జస్టిస్ మాన్సన్, షేక్ గఫూర్, అండర్-14లో ఈ.సందీప్, ఈ.సంజయ్, నెట్‌బాల్ అండర్ 17లో జి.కోటేష్, బి.సాల్మన్‌రాజు, ఆర్.శ్వేత, అండర్ 14లో టి.అరవింద్, ఏ.నాగదివ్య, జి.హదస్సా, ఖోఖో అండర్-17లో బి.శ్రావణి రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు కాలే నరసింహారావు తెలిపారు.